



# అతిథుల కోసం ప్రత్యేకం

కీర్తి సురేష్ తన చిన్న నాటి స్నేహితుడు, ప్రియుడు ఆంటోనీ తటిల్ తో పెళ్లిపీటలు ఎక్కబోతోంది. గోవాలో వివాహం.. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య గ్రాండ్ గా జరగనుంది. అతిథుల కోసం ఈ జంట ప్రత్యేక ఏర్పాట్లు చాలా చేస్తున్నారు. ఎంటర్టైన్మెంట్ తో పాటు, వినోదం అందించే విధంగా వారిద్దరికి సంబంధిరచిన వెడ్డింగ్ గ్రీటింగ్స్, పజిల్స్ తో ప్రత్యేకంగా అలంకరించనున్నారు. ఈఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్. గురువారం ఉదయం వివాహ వేడుక ముహూర్తం నిర్ణయించారు. ఇద్దరు దిగిన ఫొటోలని స్పెషల్ గిఫ్ట్ కార్డ్స్ గా డిజైన్ చేశారు. వారి ఇష్టాలని రిప్రజెంట్ చేసే విధంగా గిఫ్ట్స్, బ్యాండ్ లు ఏర్పాటు చేశారు. కీర్తి సురేష్ నటించిన హిందీ మూవీ 'బేబీ జాన్' డిసెంబర్ 20న థియేటర్స్ లోకి రాబోతోంది. ఈ సినిమాపై అమ్మడు చాలా హోప్స్ పెట్టుకుంది. పెళ్లి తర్వాత మూవీ ప్రమోషన్స్ లో పాల్గొనే అవకాశం ఉంది. తమిళం మూవీ 'రివాల్వర్ రీటా' కూడా రిలీజ్ కి సిద్ధమవుతోంది. మరో రెండు సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేసినట్లు తెలుస్తోంది. తెలుగులో కూడా ఓ కొత్త సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే మాట విని పిస్తోంది.

# మిస్సయ్యానే..

బుట్టబొమ్మ ఇప్పుడు ఫీలవుతోంది. బుట్టబొమ్మ పూజా హెగ్డే. 'దువ్వాడ జగన్నాథం'తో దర్శకుడు హరీశ్ శంకర్ మంచి బ్రేక్ ఇచ్చాడు ఆ తర్వాత వరుసగా ఛాన్సులు లభించాయి. 'మహర్షి' 'అరవింద సమేత', 'అల వైకుంఠపురములో' సినిమాలు బాగా ఆడటంతో స్టార్ హీరోయిన్ అయిపోయింది. అంతలా బిజీగా ఉన్నప్పటికీ దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించిన 'గద్దలకొండ గణేష్' లో నటించింది పూజా హెగ్డే. కారణం ఒకటి తనకి బ్రేక్ ఇచ్చిన దర్శకుడు కావడం. అయితే శంకర్ తెరకెక్కిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' లో కూడా ఛాన్స్ వచ్చింది. కానీ అనుకున్న టైంకు సినిమా షూటింగ్ ప్రారంభం కాకపోవడం వల్ల.. తప్పుకుంటున్నట్లు తన టీమ్ తో దర్శకుడికి, నిర్మాతలకు చెప్పేసింది. ఆ స్థానంలో శ్రీలీలను తీసుకున్నారు. ప్రస్తుతం ఆమె తమిళంలో విజయ్ , సూర్య వంటి హీరోలతో సినిమాలు చేస్తోంది. కానీ తెలుగులో ఒక్క సినిమా కూడా లేదు. దీంతో 'ఉస్తాద్ భగత్ సింగ్' వదులుకున్నందుకు తన టీం వద్ద చెప్పుకుని చాలా ఫీల్ అవుతుందని టాక్.



# వారికి థ్యాంక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కు హీరోయిన్స్ అలాగే యాంకర్స్‌లోనూ అభిమానులు ఉన్నారు. ఇప్పుడు యంగ్ బ్యూటీ ఐశ్వర్య మీనన్ కూడా చేరిపోయింది. "భజే వాయు వేగం" లో యంగ్ హీరో కార్తికేయతో నటించింది. ఇప్పుడు ఆమె చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. ఈ యంగ్ బ్యూటీ పవన్ కళ్యాణ్ తో కలిసి ఒక రొమాంటిక్ సీన్‌లో నటించినట్లుగా ఏఐ పిక్ ను రూపొందించారు. ఈ పిక్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పిక్ చాలా నచ్చింది అని పవన్ కళ్యాణ్ తో ఇలా ఎవరు క్రియేట్ చేసారో తెలియదు కానీ వారికి థాంక్స్ అని చెప్పింది. ఈమెకి పవన్‌తో రొమాన్స్ చేయాలని ఉందని ఓపెన్ గానే చెప్పుకొచ్చింది. పవన్ అంటే తనకి ఎప్పుడు నుంచో ఇష్టం అని ఐశ్వర్య చెప్పింది. ఒక్కసారి అయినా స్క్రీన్ షేర్ చేసుకుంటే బాగుండు అని ఎప్పటి నుంచో అనుకుంటున్నట్టుగా చెప్పారు.

# నమ్మకం, ప్రేమ..

స్టార్ నటి సమంత మరో పెళ్లికి సిద్ధమైంది అనే టాక్. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని తెలిపింది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం,



ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారని సారాంశం. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.